ఈ పాపం నీదే బాబూ..!

- ఎన్నికల ముందు హడావుడి పనులు
- మరోసారి వంచనకు సిద్ధమైన చంద్రబాబు
- నేడు కళ్యాణదుర్గంలో పర్యటన

కళ్యాణదుర్గం: చంద్రబాబు మరోసారి ప్రజలను వంచించేందుకు సిద్ధమయ్యాడు. కళ్యాణదుర్గంలో బుధవారం ఆయన పర్యటించనున్నారు. అమలు కానీ హామీలను గుప్పిస్తూ ప్రజలను నయవంచనకు గురి చేసేందుకు మరోసారి ప్రజల్లోకి వస్తున్నాడు. చంద్రబాబు మాటలు నమ్మే స్థితిలో లేమంటూ ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

మరోసారి వంచనకు సిద్ధం

టీడీపీ హయాంలో సంక్షేమ పథకాలన్నీ కేవలం జన్మభూమిక కమిటీలు సిఫారుసు చేసిన ఆ పార్టీ కార్యకర్తలకు మాత్రమే అందేవనేది నగ్న సత్యం. ఫించను కావాలన్నా కమిటీ సభ్యులు సంతకం చేస్తేనే చెల్లేదంటే అతిశయోక్తి కాదు. చంద్రబాబు 2024 ఎన్నికల కోసం ముందస్తుగానే ప్రజలను వంచించేందుకు మరోమారు సిద్ధమయ్యారు. భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో అమలు కానీ హామీలను చెప్పి ప్రజలను నయవంచనకు గురి చేసేందుకు ఎత్తుగడలు వేస్తున్నారు. ఈ క్రమంలోనే లాస్ట్ ఛాన్స్ ఇవ్వండంటూ ప్రజల వద్దకు వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ పాలనలో డీబీటీ ద్వారా సంక్షేమ పథకాలు

వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే అర్హతే ప్రామాణికంగా సచివాలయ వ్యవస్థతో సంక్షేమ పథకాలన్నీ నేరుగా డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా ప్రజల ఖాతాల్లోకే అందిస్తోంది. సీఎం వైఎస్ జగన్‌హన్‌రెడ్డి మానస పుత్రికలైన సచివాలయాలతో గ్రామస్వరాజ్యం చూస్తున్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమ క్యాలెండర్‌ను విడుదల చేసి చెప్పిన మాటకు కట్టుబడి పథకాలను అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతోంది. ఇలాంటి తరుణంలో ప్రతిపక్ష నేత చంద్రబాబు చేసే హామీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



టీడీపీ హయాంలో ఆర్భాటంగా ప్రారంభించిన శిలాఫలకాలు

2019 ఎన్నికల ముందు బాబు చేసిన ఆర్భాటాలివే..

- పట్టణ నివాస, మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా పీఎంఏవై, ఎన్‌టీఆర్‌నగర్ అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా 2019లో రూ.100.69 కోట్లు ఖర్చు చేస్తూ 1393 ఇళ్లు నిర్మించాలని శిలాఫలకాన్ని ప్రారంభించారు.
- పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ద్వారా వివిధ వార్డులలో రోడ్లు, కాలువలు, పార్కులు నిర్మించడానికి 2019లో రూ.22.19 కోట్లతో శిలాఫలకాన్ని ప్రారంభించారు.
- పట్టణ సమగ్ర తాగునీటి సరఫరా పథకం ద్వారా ఏఐబీ ద్వారా రూ.138.02 కోట్లు శిలాఫలకాన్ని ప్రారంభించారు.

బాబును నమ్మే స్థితిలో ప్రజలు లేరు



అధికారం కోల్పోవడంతో చంద్రబాబుకు మతిస్థిమితం లేక కొట్టుమిట్టాడుతున్నాడు. ఎలాగైనా అధికారంలోకి రావాలని కుయుక్తులు పన్నుతున్నాడు. బాబు ఏం చెప్పినా ప్రజలు నమ్మరు. వైఎస్సార్‌సీపీ డీబీటీ ద్వారా నేరుగా ప్రజల ఖాతాల్లోకే సంక్షేమ పథకాలు వేస్తోంది. ఇలాంటి ప్రభుత్వాన్ని ఏ రాష్ట్ర ప్రజలు వదులుకోరు. మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అవుతారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలే మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపిస్తాయి. చంద్రబాబు, లోకేశ్, పవన్ ఎన్ని కుట్రలు పన్నినా వచ్చే ఎన్నికల్లో విజయం తథ్యం.

– కేవీ ఉషశ్రీచరణ్, రాష్ట్ర మంత్రి

క్లుప్తంగా

ఘనంగా ఈరన్నస్వామి జాతర



స్వామిని దర్శించుకుంటున్న ఎంపీ రంగయ్య

శెట్టూరు: మండలంలోని చిన్నంపల్లిలో ఈరన్న స్వామి జాతర ఘనంగా నిర్వహించారు. రెండో రోజు మంగళవారం నిర్వహించిన పూజలకు అనంతపురం ఎంపీ తలారి రంగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలో దేవుడిని ఊరేగించారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కుల పెద్దలు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ ఫణికుమార్

కళ్యాణదుర్గం: వినియోగదారులకు రేషన్ సరుకులు సక్రమంగా అందించాలని తహసీల్దార్ ఫణికుమార్ సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి ఆహార సలహా సంఘం సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ నిత్యావసర సరుకుల పంపిణీలో నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. ప్రతి నెలా 1వ తేదీ నుంచి 17వ తేదీ వరకు రేషన్ సరుకులు పంపిణీ చేయాలన్నారు. ఎక్కడైనా డీలర్లు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొందరు డీలర్లు కేవలం వారం రోజుల పాటు మాత్రమే సరుకులు పంపిణీ చేస్తామని గ్రామాల్లో చెబుతున్నారన్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి వారు వెంటనే పద్ధతి మార్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ మారుతమ్మ, సీఎస్‌డీటీ సుబ్రమణ్యం, ఎంపీడీఓ సాలమాన్, లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ గౌస్, వినియోగదారుల సంఘం తాలూకా అధ్యక్షుడు చల్లా కిశోర్ చౌదరి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గర్భిణులకు సామూహిక సీమంతం



అంగన్ వాడీ కార్యకర్తలతో కలిసి సీమంతం చేస్తున్న సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ

రాయదుర్గం రూరల్: పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని మల్లాపురం గ్రామం అంగన్ వాడీ కేంద్రం–2 లో మంగళవారం అంగన్ వాడీ కార్యకర్తలతో కలిసి సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ గర్భిణులకు సీమంతం చేశారు. అనంతరం పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై ఆమె అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ పోషణ కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వైఎస్సార్ పోషణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా గుడ్లు, పాల ప్యాకెట్లతో అంగన్ వాడీ కార్యకర్తలు వేసిన చిత్రం ఆకట్టుకుంది. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శోభ, చంద్రకళ, మంజులాబాయి, పంచాయితీ కార్యదర్శి హేమంత్ రాజ్, సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీ తేజస్విని, ఉపాధ్యాయులు, హెల్పర్లు పాల్గొన్నారు.

బెళుగుప్ప మండలానికి ఎనిమిది అవార్డులు



జిల్లా ఉత్తమ అవార్డులు పొందిన బెళుగుప్ప మండల ఉపాధ్యాయులు

బెళుగుప్ప: జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల వేదికగా మంగళవారం జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల్లో బెళుగుప్ప మండలానికి చెందిన ఎనిమిది మందికి అవార్డులు దక్కాయి.. ఉత్తమ పీఎస్(ఎస్‌ఏ)లో బెళుగుప్ప ఉన్నత పాఠశాల నుంచి మహమ్మద్ రఫీ, గంగవరం నుంచి తిమ్మరాజు(పీఈ), ఎర్రిస్వామి(బీఏస్), వెంకటసురేష్ (హెచ్‌ఎం దుద్దేకుంట), చన్న బసయ్య (ఎస్జీటీ బూదివర్తి), అస్మతార (ఎస్‌ఏ ఇంగ్లిషు,గుండ్లపల్లి), సంగప్ప (ఎస్జీటీ,విరుపాపల్లి), రాజశేఖర్ (బెళుగుప్ప ఉన్నత పాఠశాల) ఉత్తమ అవార్డులను అందుకున్నారు. వారిని ఎంఈఓలు మల్లారెడ్డి, హరికృష్ణ అభినందించారు.

ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

కూడేరు: రాష్ట్ర ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో అందించే ఉలువలు, జొన్న తదితర ప్రత్యామ్నా విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రంగారెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని కమ్మూరు రైతు భరోసా కేంద్రంలో ఆయన సబ్సిడీ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు.

అసభ్యకర పోస్టులు పెడుతున్న వారిని అరెస్టు చేయండి



ఉరవకొండ అర్బన్ సీఐకి ఫిర్యాదు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉరవకొండ: నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, యువజన విభాగం రాయలసీమ జోనల్ ఛైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డిపై ఫేస్‌బుక్‌లో యూకేడీ పాలిటిక్స్ అనే ఫేక్ అకౌంట్‌లో అసభ్యకరంగా పోస్టులు పెడుతున్న వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు అర్బన్ సీఐ హరినాథ్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు నేసే కోదండరామ్, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు గోవిందు, జోగి వెంకటేష్, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి మాట్లాడుతూ కొందరు వ్యక్తులు ఫేస్‌బుక్‌లో ఉరవకొండ పాలిటిక్స్ అనే నకిలీ అకౌంట్‌ను క్రియేట్ చేసి వై.విశ్వేశ్వరరెడ్డి, వై.ప్రణయ్‌రెడ్డి, ఇతర నాయకులపై అసభ్యకరంగా పోస్టులు పెట్టడమే కాకుండా వారి వ్యక్తిగత విషయాలపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. అకౌంట్ క్రియేట్ చేసిన వ్యక్తిని అరెస్టు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మూలరగిపల్లి ఓబన్న, ఆంజి, జోగి హనమంతు, చిన్న భీమా, కాసుల ఆంజనేయప్రసాద్, మాళాపురం వెంకటేష్, మోపిడి ప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బీసీ కాలనీలో సీసీ రోడ్డు ఏర్పాటు

కుందుర్పి: దశాబ్దాల కాలంగా పారిశుధ్యం పేరుకు పోయి రోడ్లు బురదమయంతో అపరిశుభ్రంగా ఉన్న బీసీ కాలనీ రోడ్లకు ఎట్టకేలకు మహర్దశ పట్టుచేసుకోంది.మంత్రి ఉషశ్రీచరణ్ చొరవ, సర్పంచ్ మారుతేశ్వరి పర్యవేక్షణలో బీసీ కాలనీలో మంగళవారం సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సుమారు రూ.5 లక్షల నిధులతో వీధి మొత్తం సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ శ్రీలక్ష్మి, ఎంపీటీసీ గంగమ్మ, నాయకులు మంజు, రామ్మూర్తి, పెద్ద ఓబుశేసు తదితరులు పాల్గొన్నారు.

ఎలుగుబంటి దాడిలో దానిమ్మతోట ధ్వంసం

శెట్టూరు: మండలంలోని లక్ష్మంపల్లిలో రైతు తిప్పేస్వామి పొలంలో ఎలుగు బంటి దానిమ్మ తోటను ధ్వంసం చేసింది. రెండు ఎకరాల పొలంలో ఆయన దానిమ్మ పంట సాగుచేస్తున్నాడు. సోమవారం రాత్రి తోటలోకి ఎలుగుబంటి చొరబడి కాయలను చెట్టు నుంచి తొలగించి ధ్వంసం చేసింది. దీంతో సుమారు రూ. లక్ష నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు. ఫారెస్ట్ అధికారులు స్పందించి ఎలుగు బంటి నుంచి పంటను కాపాడాలని రైతు కోరాడు.

విధులకు సచివాలయ సిబ్బంది డుమ్మా



ఎర్రగుంట సచివాలయంలో ఉదయం 11 గంటల సమయంలో ఖాళీగా కనిపించిన కుర్చీలు

కుందుర్పి: ఎర్రగుంట గ్రామ సచివాలయ సిబ్బంది రోజూ విధులకు డుమ్మాకొట్టి సొంత పనుల్లో బిజీగా ఉంటారని సర్పంచ్ విశాలాక్షితో పాటు గ్రామస్తులు మంగళవారం ఎంపీడీఓ వెంకటనాయుడికి ఫిర్యాదు చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామీణుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టిందన్నారు. విధులకు డుమ్మాకొట్టే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ హెచ్చరించారు.

మలేరియా, డెంగీపై అవగాహన కల్పించండి

కూడేరు: మలేరియా, డెంగీ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సీహెచ్‌ఓ వరలక్ష్మి సూచించారు. మంగళవారం కూడేరు పీహెచ్‌సీలో ఆమె ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ టీకాలతో పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ఈ నెల 11 నుంచి 16వ తేదీ వరకూ నిర్వహించే మిషన్ ఇంద్రధనుస్సు టీకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీలో నిర్వహించే పౌష్టికాహార వారోత్సవాల్లో పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమించండి

కళ్యాణదుర్గం రూరల్: మండలానికి రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమించాలని ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు డిప్యూటీ కలెక్టర్ కేతన్‌గార్గ్ కు మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరారు.

లీజుకు ఆర్టీసీ స్థలాలు

కళ్యాణదుర్గం/కంబదూరు: కళ్యాణదుర్గం, ఉరవకొండ ఆర్టీసీ డిపో పరిధిలోని స్థలాలను 15 ఏళ్ల కాలపరిమితితో లీజుకు ఇవ్వాలని నిర్ణయించినట్లు జిల్లా ప్రజారవాణా అధికారి సుమంత్ ఆర్ ఆదోని తెలిపారు. ఉరవకొండ బిట్–1756 చదరపు గజాలు, కళ్యాణదుర్గం బీ3–846 చదరపు గజాలు, బీ4– 846 చదరపు గజాలు, బీ5– 1016 చదరపు గజాలు, సీ3 –976 చదరపు గజాలు, సీ4–5760 చదరపు గజాలు సంరక్షణలో భాగంగా లీజుకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు టెండర్లలో పాల్గొనాలని ఆయన కోరారు.

16 మి.మీ. వర్షపాతం నమోదు

కూడేరు: మండల వ్యాప్తంగా సోమవారం రాత్రి నుంచి మంగళవారం వేకువజాము వరకూ జడి వాన పట్టుకుంది. సగటున 16 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు మండల ఇన్‌చార్జ్ గణాంకాధికారిణి కళ్యాణి తెలిపారు. మండల వ్యాప్తంగా సుమారు 6 వేల ఎకరాల్లో ఆముదం, 4 వేల ఎకరాల్లో కంది, 4 వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలను రైతులు సాగు చేశారు. 20 రోజులుగా వర్షం కురవకపోవడంతో పంటలు వాడుపట్టాయి. రెండు రోజులుగా వర్షాలు ఓ మోస్తరుగా కురుస్తుండడంతో పంటలకు ఊరట లభిస్తోంది.

చంద్రబాబూ.. నీకో దండం



బ్రహ్మసముద్రం : మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కళ్యాణదుర్గం రూరల్: చంద్రబాబూ నీకో దండం.. నీతో పాటు కరువును తీసుకురావద్దు అంటూ వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. పార్టీ పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జయం ఫణి మాట్లాడుతూ చంద్రబాబు అంటేనే కరువు అని, గతంలో ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వర్షాలు కురవక రైతులు, ప్రజలు అల్లాడిపోయారన్నారు. నియోజకవర్గంలో పేద ప్రజలకు ఏం చేశావో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో ఆయన ఒక్కరికి కూడా ఇంటి పట్టా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కేవలం కళ్యాణదుర్గం పట్టణంలోనే సమారుగా మూడు వేల మంది పేదలకు ఇంటి పట్టాలు ఇచ్చిన ఘనత ఒక్క సీఎం జగన్‌కే సాధ్యమైందన్నారు. చంద్రబాబూ.. కళ్యాణదుర్గానికి వచ్చి మేము చేసిన అభివృద్ధి పనులు, సచివాలయ భవనాలను సెల్ఫీ తీసుకుపోవాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ సర్వోత్తం, ఎంపీపీ మారుతమ్మ, జేసీఎస్ పట్టణ కన్వీనర్ అర్చన, డీలర్ మల్లి, నాయకులు బోరంపల్లి ఉమేష్‌రెడ్డి, హరి, జయపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలో ఏం చేశారు?

బ్రహ్మసముద్రం: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు గతంలో ముఖ్యమంత్రిగా ఉండి ప్రజలకు చేసిందేమీ లేదని, మళ్లీ ఏ మొఖం పెట్టుకుని నియోజకవర్గ పర్యటన చేపడుతున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కళ్యాణదుర్గం నియోజక వర్గ ప్రజలకు చంద్రబాబు చేసిందేమీ లేదని, కేవలం అబద్దాలు చెప్పి కాలక్షేపం చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలు వెక్కిరిస్తున్నాయన్నారు. బీటీపీ కాలువకు భూములిచ్చిన రైతులకు న్యాయం చేయలేక పోయారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కళ్యాణదుర్గం నియోజకవర్గం పర్యటనలో మంత్రి ఉషశ్రీచరణ్ చొరవతో బీటీపీ రైతులకు హామీ ఇచ్చి.. వారం రోజుల్లోనే రూ. 135 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు జిన్నా మల్లి, ఎరడికెర ఎల్లప్ప, నీలాంజినేయ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణదుర్గం రూరల్: చంద్రబాబుకు దండం పెడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నేడు మంత్రి ఉషశ్రీచరణ్ పర్యటన

కళ్యాణదుర్గం/కంబదూరు: రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ బుధవారం కళ్యాణదుర్గం, కంబదూరు మండలాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం నుంచి మంగళవారం ఓ ప్రకటన విడుదలైంది. ఉదయం 10 గంటలకు పట్టణంలోని ప్రభుత్వాస్పత్రి ఆవరణలో నూతనంగా నిర్మించిన 50 పడకల అదనపు ఆస్పత్రిని మంత్రి ప్రారంభించనున్నారు. అలాగే ఉదయం 11 గంటలకు కంబదూరు మండలంలోని జక్కిరెడ్డిపల్లి, కదిరిదేవరపల్లిలో నిర్వహించనున్న కృష్ణాష్టమి వేడుకల్లో మంత్రి పాల్గొననున్నారు. ఆయా కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ కంబదూరు మండల కన్వీనర్ బాలరాజు యాదవ్ కోరారు.

పొలం హద్దుల విషయమై ఘర్షణ

కళ్యాణదుర్గం: పొలం హద్దుల విషయంలో అన్నదమ్ముల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు...కుందుర్పి మండలం తూముకుంట గ్రామానికి చెందిన వడ్డే గంగయ్య, జయరామప్ప అన్నదమ్ములు. కాగా పొలం హద్దులను జయరామప్ప కుమారులు చెరిపి వేయడంతో వివాదం మొదలైంది. అడ్డు తగిలిన గంగయ్యపై సోదరుడు జయరామప్ప, కుమారులు దాడి చేసి గాయపరిచారు. గాయపడిన గంగయ్యను కుటుంబ సభ్యులు కళ్యాణదుర్గం ప్రభుత్వస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



రాయదుర్గం టౌన్: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో లెక్చరర్లను సన్మానించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి



జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు



ఉరవకొండ: ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న లయన్స్ సభ్యులు



కూడేరు: మాట్లాడుతున్న జిల్లా బాలికాభివృద్ధి అధికారిణి మహేశ్వరి



విడపనకల్లు: పాల్తూరు జెడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ




కుందుర్పి: విశ్రాంత ఉపాధ్యాయుడు సత్యనారాయణశాస్త్రిని సన్మానిస్తున్న దృశ్యం

సాక్షి నెట్ వర్క్: రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గురువులను సత్కరించారు. . రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కౌన్సిలర్లు, కౌన్సిలర్లతో కలిసి కాపు భారతి హాజరై గురువులను సన్మానించారు. సొంత నిధులతో దాదాపు 80 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. అలాగే లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని హైస్కూళ్లలో కొందరిని బెస్ట్ టీచర్స్‌గా ఎంపిక చేసి మంగళవారం జడ్పీ బాలికోన్నత పాఠశాలలో వారికి ఘన సత్కరించారు. కేటీఎస్ ప్రభుత్వ కళాశాలలో ముఖ్యఅతిథి రిటైర్డ్ ఎంఈఓ రామాంజినేయులు, గణిత శాస్త్ర సీనియర్ లెక్చరర్ గురుమూర్తిని సన్మానించారు. అలాగే కణేకల్లు, బొమ్మనహాల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఉరవకొండలోని లయన్స్ క్లబ్‌లో డ్రాయింగ్ టీచర్ దస్తగిరి, ఉపాధ్యాయులు ఆంజినేయులు, కె.ధనంజయవర్మ, చింతామనోహార్, శంకర్‌విరుపాక్షులు, రమాదేవి, షేక్ నాజినీన్‌ను సత్కరించారు. కూడేరులోని కేజీబీలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో జిల్లా బాలికాభివృద్ధి అధికారి మహేశ్వరి, ఎస్‌ఓ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పశు విజ్ఞాన బడితో రైతుల్లో చైతన్యం

బెళుగుప్ప: వ్యవసాయంతో పాటు పశు పోషణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని, ఈ క్రమంలో అమలు చేస్తున్న పశు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పశుసంవర్ధకశాఖ రాష్ట్ర పర్యవేక్షణ అధికారి డాక్టర్ రమణయ్య సూచించారు. మంగళవారం బెళుగుప్ప తండా ప్రాంతంలో పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ సుబ్రహ్మణ్యంతో కలసి ఆయన పర్యటించారు. గొర్రెలు, మేకలు, ఆవులు, ఎద్దులను పరిశీలించి, వాటి పోషణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు పలు సూచనలు చేశారు. గోమారు ఎక్కువగా ఉండడంతో అక్కడికక్కడే పిడుదల నివారణ మందు ద్రావణాన్ని పశువులపై పిచికారీ చేయించారు. అనంతరం మండల పశు వైద్యాధికారి రమేష్ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం ఏడీ శ్రీనివాసగుప్తా అధ్యక్షతన నిర్వహించిన విజ్ఞాన బడి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉరవకొండ డివిజన్ ఉప సంచాలకులు వెంకటేశ్, గంగవరం పశువైద్యులు నాగబాబు, మండల సచివాలయాల వెటర్నరీ సహాయకులు, గోపాలమిత్రలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ రమణయ్య



కళ్యాణదుర్గం: నూతన పింఛన్లను అందజేస్తున్న కౌన్సిలర్ అర్చన



కళ్యాణదుర్గం: కొత్త పింఛన్లను అందజేస్తున్న కౌన్సిలర్లు



శెట్టూరు: కొత్త పెన్షన్లు పంపణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కంబదూరు: కొత్త పింఛన్లను అందజేస్తున్న సర్పంచ్ పద్మావతమ్మ, నాయకులు



ఉరవకొండ: సచివాలయం-4 పరిధిలో జై జగన్ అంటున్న పింఛన్‌దారులు



విడపనకల్లు: గడేకల్లులో కొత్త పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ కరణం పుష్పావతి

● అర్హులందరికీ పింఛన్లు

కళ్యాణదుర్గం/శెట్టూరు/కంబదూరు/ఉరవకొండ/విడపనకల్లు: అర్హులందరికీ పింఛన్లు అందిస్తామని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. కళ్యాణదుర్గం, శెట్టూరు, కంబదూరు, ఉరవకొండ, విడపనకల్లులోనూతనంగా మంజూరైన వైఎస్సార్ పెన్షన్ కానుకను వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు, వలంటీర్లు పంపణీ చేశారు. వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వృద్ధులు,అభాగ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం జగనన్న వంద శాతం అమలు చేసి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. పింఛన్ నగదు అందడంతో కొత్త పింఛన్‌దారులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం జగన్‌కు అండగా ఉంటామన్నారు.